
బిచ్కుందలో నిర్వహించిన సంబురాల్లో పాల్గొన్న నాయకులు


మద్నూర్‌లో..

# హ్యాట్రిక్ పక్కా

- బీఆర్‌ఎస్‌లో మ్యాని ఫెస్టో సంబురాలు
- మిఠాయిలు పంచి, పటాకులు కాల్చిన నాయకులు, కార్యకర్తలు
- బీ ఫామ్స్ అందజేయడంపై హర్షం

**అసెంబ్లీ** ఎన్నికల నేపథ్యంలో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను సీఎం కేసీఆర్ ఆదివారం విడుదల చేసిన సందర్భంగా పార్టీ శ్రేణులు సంబురాలు నిర్వహించాయి. నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి మిఠాయిలు పంచారు. పటాకులు కాలుస్తూ ఆనందంతో డ్యాన్సులు చేశారు. ప్రజల సంక్షేమం కోసం పార్టీ అధినేత అనేక పథకాలను తీసుకువస్తున్నారని నాయకులు, కార్యర్తలు సంతోషం వ్యక్తంచేశారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను రూపొందించిందని అన్నారు. మ్యానిఫెస్టోను చూస్తే మూడోసారి కూడా బీఆర్‌ఎస్ విజయం ఖాయమని ముందే తెలుస్తున్నదని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని ధీమా వ్యక్తంచేశారు. బాన్సువాడ నుంచి పోచారం శ్రీనివాసరెడ్డి, జుక్కల్ నుంచి షిండే, ఎల్లారెడ్డి నుంచి జాజాల సురేందర్‌కు బీఫామ్ అందజేయడంపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గంలో కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

-నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 15


మహ్మద్‌నగర్‌లో సంబురాల్లో పాల్గొన్న జడ్పీ మాజీ చైర్మన్ రాజు తదితరులు


కామారెడ్డిలో బీఆర్‌ఎస్ శ్రేణుల నృత్యాలు ...


బీబీపేటలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు


కామారెడ్డి మండలం గర్గుల్‌లో బీఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు


రామారెడ్డిలో పటాకులు కాలుస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


నస్రుల్లాబాద్‌లో...


మాచారెడ్డి మండలం కాకులగుట్ట తండా వద్ద..


బాన్సువాడలో...


భిక్కనూరులో...